అనుభవాల తోరణమే జీవితం. మనిషన్నాక ప్రతివాడికీ అనుభవాలు ఉంటాయి. కొన్ని తీపిగా, కొన్ని చేదుగా. తియ్యని అనుభవాలని నెమరువేసుకుని ఆనందిస్తూ చేదు అనుభవాలని మరచిపోవడానికి చేసే ప్రయత్నమే జీవితం.

ఆ ప్రయత్నంలో మరికొన్ని అనుభవాలు జోడవుతాయి. తోడవుతాయి. నేనూ మనిషినే. నాకూ అనుభవాలున్నాయి. ఆ అనుభవాలని మీతో పంచుకోవడానికి చేసే ప్రయత్నమే ఈ కథ. వయసుకీ, అనుభవానికీ సంబంధం ఉంది. వయసు పెరిగేకొద్దీ అనుభవాలు ఎక్కువవుతాయి.



# ఆటో రక్షం

-దమ్మతమరి సంజీవరావు

నాకిప్పుడు నాలుగుపదులు దాటి రెండేళ్ళు గడిచాయి. అంటే నాకు ఇప్పుడు నలభైరెండేళ్ళు. అనుభవజ్ఞుల జాబితాలో ఆఖరి పేజీ వాడిని. అంటే చాలా చిన్నవాణ్ణి. ఓ అనుభవం తోరణమే' ఈ కథ.

* * *

రెండు దశాబ్దాల కిందటి మాట. ఇంజనీరింగ్ డిగ్రీ తీసుకుని, ఇంటర్వ్యూల కోసం ఎదురుచూస్తూ ఇంట్లో కూర్చున్నాను.

ప్రతిరోజూ పోస్ట్ కోసం ఎదురుచూడ్డం, పోస్ట్‌మాన్ రాకపోతే రూమ్‌లో కెళ్ళి ముసుగుతన్ని పడుకోవడం. రోజూ ఇదే దినచర్య అయిపోయింది. దేనికైనా అంతం ఉండాలిగా. ఎదురుచూసిన రోజు రానే వచ్చింది. ఓ పబ్లిక్ సెక్టార్ కంపెనీ నుంచి వచ్చిన లెటర్. ఇంటర్వ్యూ ఢిల్లీలో. ఉద్యోగం కూడా అక్కడే. నాన్నగారు ఇంట్లో లేరు.

సంతోషంగా వెళ్ళి అమ్మతో చెప్పాను. సంతోషపడలేదు సరికదా గొడవ చేసింది అమ్మ. మన దగ్గర ఉద్యోగాలు దొరకవా? అంత దూరం వెళ్ళవలసిన అవసరం ఏముంది? ఇక్కడే ఎక్కడో ఉద్యోగం దొరికేదాకా ఆగు. అప్పుడే ఏమంత వయసు మీరిందని? ఇది అమ్మ మాటల సారాంశం. తన పనులు చేసుకుంటూ ఏదో గొణుగుతూనే ఉంది అమ్మ. నాన్నగారు సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికి వచ్చేవరకూ నేను ఏమీ మాట్లాడలేదు. కొన్ని విషయాల్లో అమ్మ చెప్పినదాంట్లో కూడా నిజం కనిపించింది.

కానీ జీవితంలో మొట్టమొదటిసారిగా వచ్చిన ఇంటర్వ్యూ. ఈ అవకాశం వదులుకోవడానికి మనసు ఒప్పడం లేదు. కొత్తచోటు.. పైగా చాలా దూరం. ఎన్నడూ ఇల్లు వదిలి, అమ్మని వదిలి దూరంగా వెళ్ళలేదు ఉన్న ఊళ్ళోనే ఇంజనీరింగ్‌లో సీటు దొరకడం మూలాన. వంటింట్లో తన పనులు చేసుకుంటూ అమ్మ ఏదో మాట్లాడుతూనే ఉంది. అమ్మానాన్నల సంతానం నేనొక్కడ్నే. అన్న, తమ్ముడు, అక్క, చెల్లెలు, ఎవరూ లేరు. ఆ ఉన్న ఒక్కడూ దూరంగా, దేశం కాని దేశంలో ఎలా ఉంటాడో అన్నది అమ్మ తపన. నేనది అర్థం చేసుకోగలను...కానీ...ఎలా? ఈ ఆలోచనల మధ్య నాన్న స్కూటర్ శబ్దం వినిపించలేదు.

"కాళ్ళు కడుక్కుని వస్తాను. కాస్త కాఫీ కలుపు" అమ్మని పురమాయిస్తున్న నాన్నగారి మాటలు విని ఒక్క ఉదుటున లేచాను.

నాన్నగారు ముందు గదిలో కూచుని బూట్లు విప్పుకుంటున్నారు.

అమ్మ వంటింట్లో కాఫీ కలుపుతోంది.

"నాన్నా.." పిలిచేను.

జవాబు రాలేదు. కళ్ళెత్తి చూశారు.

"మధ్యాహ్నం పూట నిద్రేమిట్రా? ఏ లైబ్రరీకైనా వెళ్ళి కూచుని ఏదైనా చదువుకోవచ్చుగా? పోనీ ఏ సినిమాకైనా వెళ్ళకపోయావా"

నేను దానికి జవాబు చెప్పలేదు. "నాన్నా...ఇదిగో ఇంటర్వ్యూ వచ్చింది ఢిల్లీలో..." కవర్ చేతికందించాను.

"ఓహ్..వెరీగుడ్. కంగ్రాట్స్. ఏదీ ఇలాతే.." చేతిలోంచి కవర్ లాక్కున్నారు.

ఓ చేత్తో కవర్‌లోనుంచి లెటర్ తీస్తూ మరో చేత్తో కళ్ళజోడు పెట్టుకుని ఉత్తరంలోని అక్షరాల మీద దృష్టిసారించారు. ఎప్పట్లాగే భృకుటి ముడిపడింది.

రెండునిముషాల తర్వాత మొహం ప్రసన్నంగా మారింది. మొహం మీద చిరునవ్వుతో మళ్ళీ చెప్పారు "కంగ్రాట్యులేషన్స్..ఈ ఉద్యోగం నీకు తప్పకుండా వస్తుంది" మళ్ళీ మనసారా నవ్వారు.

నాన్నగారు నవ్వుతూంటే ఆయన కళ్ళు కూడా నవ్వుతున్నట్టు అనిపిస్తుంది. అదే ఆయనలోని ప్రత్యేకత. ఆ నవ్వంటే నాకు చాలా ఇష్టం.

"థ్యాంక్యూ నాన్నా.." ఆయన చేతిలోంచి కవర్ అందుకుంటూ అన్నాను.

ఇంతలో అమ్మ అన్న మాటలు గుర్తుకొచ్చాయి. మళ్ళీ ఏదో అనుమానం. అమ్మమాటలు నాన్నతో చెప్పబోయాను.

"నాన్నా.. మరి...అమ్మ ఏమంటుందో?"

"అమ్మ ఏమంటుందిరా? నీకు ఉద్యోగం వస్తే తను సంతోషించదూ.."

"ఢిల్లీకదా మరీ దూరం అంటోంది అమ్మ"

"ఒరేయ్ మీ అమ్మది మరీ చాదస్తం. ఢిల్లీ ఇండియాలోనే కదా ఉంది? అయినా అదెంత దూరం? ఓ రోజు ప్రయాణం అంతేగా! నువ్వు అనవసరంగా వర్రీ అవ్వకు. అమ్మకి నేను సర్దిచెప్తానుగా. అవునూ...ఏదీ మీ అమ్మ? ఇంకా కాఫీ కలుపుతూనే ఉందా? మహాలక్ష్మీ.." పిలిచేరు.

"వస్తున్నా" లోపల్నుంచి జవాబు.

"కాఫీ అయిందా? ఇంకా ఎంతసేపు?"

"ఇదిగో వస్తున్నా.."కాఫీ కప్పుతో రానే వచ్చింది అమ్మ.

"డికాక్షన్ ఫ్రెష్‌గా కలిపేను. అందుకే కొద్దిగా లేట్" నాన్నగారికి సంజాయిషీ.

"కాఫీ చాలా బాగుంది" కాఫీ సిప్‌చేసి అమ్మని కూచోమని సైగ చేసి చెప్పారు నాన్న. నేను కూడా అమ్మ పక్కన కూచున్నాను.

నాన్న నన్ను చూస్తూ అన్నారు. "స్టేషన్‌కెళ్ళి రిజర్వేషన్ చేయించుకో... అలాగే రిటర్న్ రిజర్వేషన్ కూడా చేసుకో. లేకపోతే అక్కడ ఇబ్బందిపడాల్సి వస్తుంది"

"అలాగే...నాన్న" అంటూ లేచాను.

నా చేయి పట్టుకుని నన్ను ఆపుతూ అంది అమ్మ.

"వాడ్కెడికీ వెళ్ళడు. ఇక్కడే ఏదో ఉద్యోగం దొరుకుతుంది. అయినా ఇంత తొందరేమిటి? మొన్ననేగా రిజల్ట్స్ వచ్చాయి. ఇన్నిరోజులూ చదువూ, చదువూ అన్నారు నాలుగు రోజులు వాడిని హాయిగా ఉండనివ్వండి. నాకు తెలీక అడుగుతాను ఇక్కడ ఉద్యోగాలు దొరకవా? ఢిల్లీయే వెళ్ళాలా. మరీ దూరం...పైగా దేశం కాని దేశం"

ఇంకా ఏదో చెప్పున్న అమ్మని ఆపారు నాన్నగారు "వాడు వెళ్తున్నది ఏ అండమాన్ అడవుల్లోకో కాదు. మన దేశ రాజధాని ఢిల్లీ... అది మహానగరం..అక్కడ అవకాశాలు ఎక్కువ. అయినా ఇంటర్వ్యూకేగా వెళ్తున్నాడు. వెళ్ళనీ" అంతటితో అమ్మ ఆగలేదు.

"ఇవాళ ఇంటర్వ్యూ అంటారు. రేపు ఉద్యోగం వస్తుంది. వచ్చిన ఉద్యోగం కాదనకూడదని వెళ్ళమంటారు. వాడిని వదిలి నేనుండలేను" నా చేతులు గట్టిగా పట్టుకుంటూ అంది అమ్మ.

"అంటే వాడిని మరీ చిన్నపిల్లాడిని చేసి ఇంట్లో కూచోపెట్టుకుంటావా? పోనీ పాపాయిగా చేసి ఒళ్ళో పెట్టుకో" నవ్వుతూ అన్నారు నాన్నగారు.

"వాడింకా పెద్దవాడై...పెళ్ళై...పిల్లలతండ్రైనా నాకు మాత్రం చిన్నపిల్లాడే. కదరా నాన్న?" నా తలమీద చేయి వేసి చెప్పింది అమ్మ.

"వాడిని మరీ పసివాడిని చేయకు. వాడిప్పుడు ఫస్ట్‌క్లాస్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ తెలుసా?"

"నాకు తెలీకపోవడమేమిటండీ. మీరు మరీనూ రిజల్ట్స్ వచ్చినరోజు వాడు మొదట చెప్పింది నాకేగా" ఆరోజును తలుచుకుంటూ నెమరువేసుకుంటూ చెప్పింది అమ్మ. అలా చెప్పున్నప్పుడు ఆమె కళ్ళు చెమర్చాయి ఆనందంతో.


నాన్నగారు అది గమనించారు "మహాలక్ష్మీ! జీవితంలో మొదటి మెట్టు ఎక్కాడు వాడు. ఆ విజయం వెనుక ముఖ్యమైన వ్యక్తివి నువ్వే. నేను నిమిత్తమాత్రుణ్ణి మాత్రమే. వాడిలా ఎదగాలనీ, పెద్ద ఆఫీసర్ కావాలనీ నీకు మాత్రం లేదూ? వచ్చిన అవకాశం జార విడుచుకోకూడదు. అదృష్టం అనేది పదిసార్లు మన తలుపుతట్టదు"

## జస్ట్ ఫర్ ఛేంజ్



ఎప్పుడూ ఒకేరకం సినిమాలంటే ఎవర్కైనా బోర్ కొడుతుంది. అందుకే లవర్ బాయ్ అక్షయ్‌కుమార్ తన ఇమేజ్‌ని మార్చేసుకోవాలనుకుంటున్నాడు. ఎప్పుడూ ధరించిన పాత్రల్లో కన్పించాలని ఉవ్విళ్ళూరుతున్నాడు. లవ్, సెంటిమెంట్‌తో పాటూ మంచి యాక్షన్ చిత్రాలంటే ఎక్కువ ఇష్టపడే ఈ నటుడు షారూక్, అమీర్, సల్మాన్‌ఖాన్‌లు నటించే ఆ తరహా చిత్రాల్లో నటించనని చెబుతున్నాడు. అందుకేనేమో 'నేనేమీ రేస్‌లో లేను. ఎవరి ఇమేజ్ వారిది' అంటూ స్టేట్‌మెంట్‌లిస్తున్నాడు.

నన్ను పదుసం॥ల పిల్లాడు తినే తిండే తినమన్నారు..డాక్టర్‌గారు...



"మీరెన్నయినా చెప్పండి నాకు మాత్రం..."

"మహాలక్ష్మీ..." అమ్మ మాటల్ని మధ్యలోనే కట్‌చేశారు నాన్నగారు.

నాన్నగారు మాటలని అలా కట్ చేశారంటే.. ఇక దానిమీద అప్పీల్ లేదని అనుభవం మీద అమ్మకు తెలుసు...జవాబు చెప్పకుండా కాఫీ కప్పులు తీసుకుని వెళ్లిపోయింది.

"ఒరేయ్...బీరువాలో డబ్బులున్నాయి తీసుకుని వెళ్లి రిజర్వేషన్ చేసుకు నిరా. డేట్స్, ట్రైన్ నెంబర్లు అవీ జాగ్రత్తగా చూసుకో" కవర్‌ని చేతికిస్తూ న్యూస్ పేపర్ అందుకున్నారు నాన్నగారు. స్టేషన్‌కెళ్ళి రిజర్వేషన్ చేయించుకుని ఫ్రెండ్స్‌తో కబుర్లు చెప్పుకుని ఇంటికొచ్చేసరికి రాత్రి తొమ్మిదిన్నర అయింది.

* * *

ఢిల్లీ వెళ్లవలసిన రోజు రానే వచ్చింది.

ఆరోజు అమ్మ చేసిన హడావిడి అంతా ఇంతా కాదు. చెప్పిన విషయాన్నే మళ్లీ మళ్ళీ చెప్పింది. "ఆరోగ్యం జాగ్రత్త...నీ సూట్‌కేస్‌ను జాగ్రత్తగా చూసుకో. సామాన్లు వదిలేసి ట్రైన్‌లో అటూ ఇటూ తిరక్కు"

ట్రైన్ బయలుదేరే సమయానికి అరగంటముందుగానే స్టేషన్‌కి చేరుకున్నాను. నాన్నగారి స్నేహితులు రామారావుగారు కూడా అక్కడికి వచ్చారు. ఆయన ఢిల్లీలో కొంతకాలం పనిచేశారు. ఢిల్లీ గురించి విషయాలన్నీ వివరంగా చెప్పారు.

"న్యూఢిల్లీ స్టేషన్‌లో దిగు. అక్కడికి దగ్గరగా హోటల్స్ ఉన్నాయి. అక్కడే దగ్గరగా అజంతా టూరిస్ట్ హోం అని ఉంది. అక్కడయితే రూమ్స్ అవీ బాగుంటాయి. చాలా క్లీన్‌గా మెయింటైన్ చేస్తారు. మన సౌత్ వాళ్లదే. అక్కడి మేనేజర్ నాకు తెలుసు. పేరు గోపీనాథ్. మనవాడే . నేను ఫోన్ చేసి చెప్తానులే. అక్కడ నీకంతా సౌకర్యంగా ఉంటుంది" ఆయన ఇలా చెప్పడం ఇది నాలుగోసారి.

నాన్నగారు నా వైపు చూశారు. నాకర్థమైంది. ఆయన చేతులు పట్టుకుని "మెనీ..మెనీ థ్యాంక్స్ అంకుల్" అన్నాను.

"ఆల్ ది బెస్ట్... గాడ్ బ్లెస్సుయూ" అనేసి పక్కకు తప్పుకున్నారు.

"ఆరోగ్యం జాగ్రత్తరా నాన్నా" అమ్మ మళ్లీ రంగంలోకి వచ్చింది.

"అలాగేలే అమ్మా" అన్నాను.

అమ్మ మళ్ళీ ఏదో చెప్పబోయింది. ఇంతలో రామారావుగారు కలగజేసుకున్నారు. "అన్నట్టు ఓ ముఖ్యమైన విషయం చెప్పడం మరిచిపోయాను. నీకు హిందీ వచ్చుకదా... కొత్తవాడిలా ప్రవర్తించకు. ఢిల్లీ అంతా తెలిసినవాడిలా ప్రవర్తించు. ఇదంతా ఎందుకు చెప్తున్నానంటే అక్కడ కొత్తవాళ్ళను చూస్తే ఆటో వాళ్ళు, ట్యాక్సీవాళ్ళు మోసం చేస్తారు. జాగ్రత్తగా ఉండు"

ఇంతలో విజిల్ వినిపించింది. నేను ట్రైన్ ఎక్కి తలుపు దగ్గరగా నిలబడ్డాను. నాన్నగారు దగ్గరికి వచ్చి నా చేయి పట్టుకుని నెమ్మదిగా చెప్పారు.

"మొట్టమొదటిసారిగా ఒంటరిగా వెళ్తున్నావు. చాలా జాగ్రత్తగా ఉండు. జీవితంలో ఒక్కటి బాగా గుర్తుంచుకో. నీకు తెలిసి ఎవర్నీ మోసం చేయకు. అలాగే నిన్ను ఎవ్వరైనా కావాలని మోసం చేస్తే ఇదంతేలే అని మాత్రం ఊరుకోకు.."

ట్రైన్ కదిలింది. నాన్న కళ్లల్లో నీళ్ళు.. ఏదో ఆవేదన, నాకు కనబడకూడదని తల పక్కకు తిప్పుకున్నారు. సర్ప్రైజింగ్‌గా అమ్మ నవ్వుతూ కనిపించింది "పని వగానే తొందరగా వచ్చెయ్. నీకోసం అందరూ ఎదురుచూస్తుంటాం" ఆ నవ్వు వెనకాల బాధ నాకు తెలీదనుకుంటోంది. అమ్మ...అంటే అదే..

ట్రైన్ కొద్ది కొద్దిగా వేగం పుంజుకుంటోంది. అమ్మ, నాన్న చేతులు ఊపుతూ దూరంగా కనిపించారు. బండి స్పీడ్ అందుకుంది. అమ్మ కనుమరుగైంది. భారంగా వెళ్ళి సీట్లో కూచున్నాను. జీవితంలో చాలా పవిత్రమైనదీ, విలువైనదీ ఏదైనా ఉంటే అది..అది అమ్మ...నాన్న...వాళ్ళ దగ్గరగా ఉన్నప్పుడు ఎంతో చనువు తీసుకుని వాళ్లతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతాం. కొన్నిసార్లు కసురుకుంటాం కూడా... వాళ్ల నుంచి దూరంగా వెళ్తున్నప్పుడు మాత్రం అవన్నీ గుర్తుకువచ్చి బాధపడతాం. ఇంకెప్పుడూ వాళ్ళని బాధపెట్టకూడదన్న నిర్ణయానికి వచ్చేను.

"టీ..టీ... వేడి వేడిగా..." కేకల్తో ఈలోకంలోకి వచ్చాను. కప్పు టీ మూడు రూపాయలు. డబ్బులిచ్చి టీ తీసుకున్నాను.

ఇంటర్వ్యూకి ప్రిపేరవ్వడానికి తెచ్చిన పుస్తకాల్లోంచి ఓ పుస్తకం తీసి చదవడం ఆరంభించాను. చాలాసేపు చదవడం, కాసేపు నిద్ర...మధ్యమధ్యలో కాఫీలు, టీలు. సమయానికి సరిగా అమ్మ ఇచ్చిన భోజనం తినడం.. ఇలా తెలీకుండానే ఢిల్లీ వచ్చేసింది. అప్పటికి ఉదయం ఎనిమిదిగంటలయింది. ఇంటి దేవుణ్ణి తలుచుకుని ప్లాట్‌ఫారం మీద కాలుపెట్టాను. అడుగుపెట్టగానే హైదరాబాద్‌కీ, ఢిల్లీకి తేడా కొట్టొచ్చినట్టు కనబడింది. ఎక్కడ చూసినా జనం. అన్ని భాషలు వినపడుతున్నాయి. ఇసుక రాలనంత జనం అంటే ఇదేనేమో అనిపించింది. ప్లాట్‌ఫారం నుంచి బయటకు రాగానే పదిమంది ఆటో వాళ్ళు చుట్టూ గుమిగూడారు. "సాబ్...ఆటో...ఎక్కడికెళ్లాలి సార్?" అంటూ.

"అజంతా టూరిస్ట్ హోం" అన్నాను గంభీరంగా.


## ఏనుగుల ఊరు

రాజస్థాన్ రాజధాని జైపూర్‌కు దగ్గర్లో ఏనుగులకోసం ఒక ఊరినే రూపొందించారు. అవర్‌గాం అనే ఊరును అనుకుని నెలకొల్పిన ఈ ప్రదేశంలో ఏనుగులు స్వాభావికంగా ఉండే రీతిలో దట్టమైన అడవులు, పెద్ద పెద్ద చెట్లు, అక్కడక్కడ స్వేచ్ఛగా స్నానం చేయడానికి పెద్ద కొలనులు ఏర్పాటు చేసారు. ఏనుగులు జబ్బు పడితే చికిత్స చేయడానికి ఒక వైద్యశాలను కూడా ఏర్పాటు చేసారు. కేవలం ఏనుగుల కోసమే ఇలా ఏర్పాటు చేయడం ఎంతో బాగుందికదూ.అవును... మన వన్యమృగాలను సంరక్షించుకోవడమే మనం ముందుగా చేయాల్సిన పని.

## భలే మ్యూజియంలు

జర్మనీలో ఒక విచిత్రమైన మ్యూజియం ఉంది. ఇందులో ప్రాచీన కాలానికి చెందిన రకరకాల రొట్టెల్ని సేకరించి ఉంచారు. అంతేకాదు, అలా ఉంచిన రొట్టెల పక్కనే వాటిని తయారుచేసిన పద్ధతిని కూడా వివరించిన స్లిప్పులను సందర్శకులకోసం ఏర్పాటు చేసారు. ఇంగ్లండ్‌కు చెందిన వికాఫోర్డులో మెదళ్లకు చెందిన ఒక మ్యూజియం ఉంది. ఇందులో సుమారు 8000 మానవ మెదళ్లను భద్రపరచడం జరిగింది. మానవ శరీరంలోని అతి ముఖ్యమైన ఈ మెదళ్లను ఒక క్రమపద్ధతిలో ఉంచడం ఒక గొప్ప ప్రయత్నంగా చెప్పుకోవచ్చు.

-వాసాల



అన్నీ తెలిసినవాడిలా ఆ హోటల్ పేరు వినగానే అందరూ ఒక్కసారిగా మాయమయ్యారు. అలాగే నడుచుకుంటూ బయటకు వచ్చాను. ఏం చేయాలో తెలీక కాసేపు ఒంటరిగా నుంచున్నాను.

అంతవరకూ నన్ను గమనిస్తున్న ఓ పెద్దమనిషి దగ్గరగా వచ్చి అడిగాడు "ఈ ఊరికి కొత్తా? ఎక్కడికెళ్లాలి?" హిందీలో అడిగాడు.


జవాబు చెప్పడానికి సందేహించాను. మళ్లీ ఆయనే అన్నారు "బాబూ... నేను ఆటోవాడిని కానీ, ట్యాక్సీ వాడిని కానీ కాదు. నేను ఎవర్నో రిసీవ్ చేసుకోడానికి స్టేషన్‌కొచ్చాను" అతన్ని అనుమానించినందుకు నొచ్చుకున్నాను. "సారీ.." అని ఎక్కడికెళ్లాలో చెప్పేను.

"ఓహ్...అక్కడికా? ఇక్కడికి చాలా దగ్గర. ఈ వీధి చివర్నే ఐదునిముషాల్లో నడిచి వెళ్లిపోవచ్చు" అంటూ ఆ దిక్కుగా చేయి చూపించాడు. థ్యాంక్స్ చెప్పి అటువైపు నడవసాగాను. ఐదునిముషాల్లో హోటల్ ముందున్నాను. అప్పుడర్థమయింది నాకు ఆటోవాళ్ళు ఎందుకు ముందుకు రాలేదో.

## విజృంభణ



పూజాబాత్రా తన స్టయిల్‌ని మార్చేసుకుంది. యేది సినిమా రంగంలో ఉన్న ఓ భామ గురించి. మొన్నామధ్య ఓ స్వచ్ఛందసంస్థ కోసం నిర్వహించిన క్రికెట్ మ్యాచ్‌లో కపిల్‌దేవ్‌తో పాటూ అందాలతార పూజా బాత్రా కూడా పాల్గొంది. వ్యాధుల బారిన పడిన చిన్నారుల్ని ఆదుకునేందుకు దిల్‌సే కోసం జరిగిన ఈమ్యాచ్‌లో సినీ తారలు ప్రముఖంగా పాల్గొన్నారు. ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా జరిగిన ఈ మ్యాచ్‌లో పూజాబాత్రా దూకుడును చూసిన ఒకప్పటి హర్యానా హరికేన్ కపిల్ ఆమెని ఉద్దేశించి 'ఆమె ఓ హరికేన్' అన్నాడట. ఆ కితాబుకి పూజా ఉబ్బితబ్బిబయిపోయిందిట. అవ్వదా మరి.




రిసెప్షన్ దగ్గరకెళ్ళి రూం కావాలని చెప్పాను. ఖాళీ లేదన్నాడు. ఇంకొకతను వచ్చి పేరడిగాడు. చెప్పాను. ఓహ్.. మీరా... వెల్‌కమ్ టూ ఢిల్లీ... నా పేరు గోపి. రామారావు గారు ఫోన్ చేసి చెప్పారు. మీకు రూం రిజర్వ్ చేసి ఉంచాను. రూం నెంబర్ మూడొందల నాలుగు"

"నైస్ టూ మీట్ యూ... మెనీ మెనీ థ్యాంక్స్" చెప్పి లిఫ్ట్ వైపు నడిచాను.

రామారావుగారు చెప్పినట్టుగానే రూం చాలా నీట్‌గా ఉంది. స్నానం చేసి కాఫీ, టిఫిన్..పూర్తిచేసి పుస్తకాలు ముందేసుకుని కూర్చున్నాను. మరుసటిరోజు పదిగంటలకే ఇంటర్వ్యూ. ప్రయాణపు బడలిక వల్ల బాగా నిద్రపట్టేసింది. మెలకువ వచ్చేసరికి సాయంత్రం నాలుగైంది.

ఇంటర్వ్యూ జరిగే చోటికి ఎలా వెళ్ళాలో గోపీ గారిని అడ్రస్ అడిగేను.

జవాబుగా చెప్పారు. "ఇక్కడికి చాలా దూరం. అయినా కంగారుపడాల్సిన అవసరం లేదు. ఎదురుగా రోడ్ కటువైపు బస్సులు బయలుదేరుతాయి. మాలవ్యనగర్ వెళ్ళే బస్సెక్కండి. లాస్ట్ స్టాప్‌లో దిగండి. అక్కడ ఎవర్నడిగినా బిల్డింగ్ చూపిస్తారు. ఆటోలకి, ట్యాక్సీలకి డబ్బు వేస్ట్ చేయకండి"

"థ్యాంక్స్ గోపీగారూ" అనేసి బయటకు నడిచాను.

హోటల్ బయట చాలా రద్దీగా ఉంది. అటూ ఇటూ చూస్తూ నిలబడ్డాను. నన్ను చూడగానే నలుగురు ఆటోవాళ్ళు పరుగెత్తుకుని వచ్చారు.

"రండిసార్. ఢిల్లీ అంతా చూపిస్తాం. కుతుబ్‌మీనార్, లాల్‌ఖిలా, జంతర్‌మంతర్...పార్లమెంట్"

వాళ్లను కట్ చేస్తూ అన్నాను. "నాకక్కర్లేదు. నేనవన్నీ చూశాను. ఢిల్లీ నాకు కొత్తకాదు" అందరూ ఎలా వచ్చేరో అలా వెళ్ళిపోయారు. అంకుల్ చెప్పిన మాటలు (ఢిల్లీ అంతా తెలిసినవాడిలా ప్రవర్తించు) గుర్తుకువచ్చాయి. నాకు తెలీకుండానే నా పెదాల మీద చిరునవ్వు.

"మే ఐ హెల్ప్ యూ సర్" మాటలు విని వెనక్కి తిరిగేను. ఓ పాతికేళ్ల కుర్రాడు. ఆటో డ్రైవర్ యూనిఫాం అయినా చాలా స్టైలిష్‌గా డ్రెస్ చేసుకుని ఉన్నాడు. ఇస్త్రీ నగలని ఖాళీ బట్టలు..బూట్స్..కళ్లకి గాగుల్స్... వగైరా...

మీరెక్కడికెళ్లాలి. సార్ నేను మిమ్మల్ని తీసుకెళ్తాను.

అప్రయత్నంగా నా నోటినుంచి మాటలు వచ్చాయి. "బిర్లామందిర్"

"రండి సార్ వెళ్దాం" ఆటోవైపు దారితీశాడు. నేను కూర్చోగానే మీటర్ వేసి ఆటో స్టార్ట్ చేశాడు. ఆటో బయలుదేరింది. సందులు...గొందులు...విశాలమైన రోడ్లు, ఫ్లైఓవర్లు...ఇలా అరగంటకు పైగా అయింది. మరీ ఇంతదూరమా? మనస్సులోనే అనుకున్నాను. కానీ అడిగితే కొత్తవాడినని తెలిసిపోతుందిగా.

కాస్సేపటికి ఆటో ఆగింది. "దిగండి సార్... బిర్లామందిర్... వచ్చేసింది" దిగి మీటర్ ఎంతయిందో చూశాను. నలభై నాలుగు.

"సారీ సర్...మీటరాగిపోయింది. నేను వెయిట్ చేస్తాను. మిమ్మల్ని మళ్లీ దిగపెడతాను. మీకెంత తోస్తే అంత ఇవ్వండి" అన్నాడు. చాలా మర్యాదస్తుడిలా అన్పించాడు. అరగంట తర్వాత బయటకు వచ్చి ఆటో ఎక్కాను. అరగంట తర్వాత హోటల్ ముందున్నాను. వందనోటిచ్చాను. తీసుకుని నాకేసి చూస్తూ నిలబడ్డాడు. ఇరవై నోటు తీశాను. అతను చేయి చాపలేదు. యాభై తీసిచ్చాను. తీసుకుని థ్యాంక్స్ చెప్పి వెళ్లిపోయాడు. వెళ్లి రూం వైపు దారితీశాను.

★ ★ ★

ఉదయం తొమ్మిది గంటలకల్లా ఆఫీసుకి చేరుకున్నాను. ఆరోజు ఇంటర్వ్యూకి రెండొందలమందిని పిలిచారు. నా పేరు రిజిష్టర్ చేయించి కూర్చున్నాను. నా వంతు వచ్చేసరికి మధ్యాహ్నం రెండుగంటలయింది. ఇంటర్వ్యూ ఇరవై నిముషాలపాటు సాగింది.

టెక్నికల్ ప్రశ్నలన్నింటికీ చాలా కరెక్ట్‌గా జవాబు చెప్పాను. ఫ్యామిలీ గురించి కొన్ని ప్రశ్నలడిగారు. ఆఖర్న ఛైర్మన్‌గారు సీరియస్‌గా చెప్పారు.

"నేను ఓ ప్రశ్న వేస్తాను నాకు కరెక్ట్ సమాధానం మాత్రమే కావాలి"

ఆయన మాట్లాడిన మొదటి మాట అది.

నేను ప్రశ్నార్థకంగా ఆయన వైపు చూశాను.

"ఢిల్లీకి కర్నాటకలోని బేలూరు ఎంత దూరం?" నేను ఎదురుచూడని ప్రశ్న ఇది. నాకు ముచ్చెమటలు పోశాయి. ఈ ప్రశ్నకు జవాబు చెప్పడం చాలా కష్టం. ప్రశ్న వేసిన ఛైర్మన్ గారి వైపు చూశాను. ఆయన కళ్లల్లో ఏదో కొంటెతనం కనిపించింది. ధైర్యం చేసి జవాబు చెప్పాను. "బేలూరికి ఢిల్లీ ఎంత దూరమో అంత దూరం" భళ్ళున నవ్వారు ఛైర్మన్‌గారు.

"వెరీగుడ్... వెరీ ఇంటెలిజెంట్ ఆన్సర్...ఐ లైకిట్... గుడ్‌లక్" ఛైర్మన్‌గారి కర చాలనంతో బయటకు నడిచాను. ఉద్యోగం తప్పకుండా వస్తుందన్న నమ్మకంతో హైద్రాబాద్ ట్రైన్ ఎక్కాను.

అమ్మ కంగారుగా అంది "మరి ఢిల్లీ వెళ్లాలా?"

అప్పుడు చెప్పాను అమ్మకి.

"ఢిల్లీలో ఆరునెలలు ట్రైనింగ్. ఆ తర్వాత పోస్టింగ్ హైద్రాబాద్ రీజినల్ ఆఫీసు ఉంది. ఇక్కడికి పోస్టింగ్ అవకాశాలు చాలా ఎక్కువ"

అమ్మ దేవుడి ఫోటోకేసి చూస్తూ చేతులు జోడించి అంది. "ఆ భగవంతుడి దయవల్ల నీకు హైద్రాబాద్‌కి పోస్టింగ్ వస్తే చాలు...అదే పదివేలు"

ఇంతలో రామారావుగారు వచ్చారు. కుశల ప్రశ్నలవీ అయ్యాక అడిగారు.

"ఢిల్లీలో ఏవైనా చూశావా?"

"టైంలేదు అంకుల్. రిటర్న్ రిజర్వేషన్ ఉంది. వచ్చేశాను. బిర్లామందిర్ మాత్రం చూశాను"

"గుడ్ మంచి పనిచేశావ్. అయినా ఎలాగూ ఆర్నెళ్ళు అక్కడే ఉంటావుగా. తీరికగా అప్పుడు అన్నీ చూసుకోవచ్చు. బిర్లామందిర్ అయితే చాలా దగ్గర ఆ హోటల్ నుంచి ఐదునిముషాలే"

ఒక్కసారిగా షాక్ తిన్నట్టు ఫీలయ్యాను. ఐదునిముషాల నడక దూరానికి నూటయాభై వదిలించుకున్న నేను ఎంత మోసపోయానో అర్థమైపోయింది. రోజులు గడిచినకొద్దీ మందిర్ భాగోతం మరుగున పడసాగింది. కానీ మనసులో ఏదో మూలన నిక్షిప్తంగా ఉండి అప్పుడప్పుడు గుర్తుకువచ్చి కలవరం రేపేది. ఆ సమయంలో వచ్చింది టెలిగ్రాం. రామబాణం లాంటి శుభవార్త.

"యూ ఆర్ సెలెక్టెడ్. కంగ్రాట్స్... జాయిన్ విత్ ఇన్ టెన్‌డేస్" ఇదీ ఆ టెలిగ్రాం సారాంశం. అన్నీ మరచిపోయి ఢిల్లీ వెళ్లడానికి తయారవ్వసాగాను.

* * *

ఢిల్లీ వచ్చి మూడు వారాలైంది. ఆఫీసుకు దగ్గరగా పేయింగ్‌గెస్ట్‌గా మకాం. ట్రైనింగ్ చాలా ఆసక్తికరంగా ఉంది. రోజూ కొత్త విషయాలు నేర్చుకుంటున్నాను. క్రమేణా ఢిల్లీ దినచర్యకు అలవాటు పడిపోయాను.

ఓ ఆదివారం గోపీని పరామర్శిద్దామని హోటల్ వైపు వెళ్లాను. ఆ ఆటోవాడు కనబడతాడేమోనని మనసులో ఏదో ఆశ.

గోపీ హోటల్లో లేడు. సెలవు తీసుకుని ఆంధ్రా వెళ్లాడట.

అప్పుడు టైం తొమ్మిదైంది. ఏంచేయాలో తోచక బయటకు వచ్చి నుంచున్నాను. పదినిముషాల తర్వాత "నమస్తే సాబ్" అని వినిపించింది.

వెనక్కి తిరిగి చూస్తే అదే ఆటోవాడు కనిపించాడు నవ్వుతూ.

"ఎప్పుడొచ్చారు సార్? ఇదే హోటల్లో ఉన్నారా?"

"హలో బాగున్నావా?" పలకరించాను.

మనసులో ఏదో ఆలోచన తళుక్కున మెరిసింది.

"ఢిల్లీ అంతా తిరగాలని ఉందోయ్" అన్నాను.

"రండిసార్ వెళ్దాం"

"మీటర్ పనిచేస్తోందా?"

"బ్రహ్మాండంగా. అయినా మీతో బేరం ఏమిటిసార్. రండి. మీకెంత అనిపిస్తే అంత ఇవ్వండి" అంటూ మీటర్ వేశాడు.

"సరే పద..." అంటూ ఆటో ఎక్కాను.

జంతర్‌మంతర్, లాల్‌ఖిల్లా, చాందినీచౌక్, ఇండియాగేట్... రైల్ మ్యూజియం...అన్నీ తిరిగేసరికి సాయంత్రం ఏడైంది. మీటర్ నాలుగుసార్లు తొంభై తొమ్మిది దాటి అరవై ఎనిమిది అయింది. అంటే నాలుగు వందల అరవై ఎనిమిది రూపాయలన్నమాట. అప్పుడు మేం లజపత్‌నగర్‌లో ఉన్నాం.


సెంట్రల్ మార్కెట్ వైపు ఆటోని తిప్పమన్నాను. అక్కడ ఆటో ఆపమన్నాను.

"మీరెళ్లిరండిసార్. నేనిక్కడే మీకోసం వెయిట్ చేస్తాను" అన్నాడు.

నేను మార్కెట్‌లోకెళ్ళి కావలసినవి కొని రెస్టారెంట్‌లో డిన్నర్ తీసుకుని ఇంకో..వీధి గుండా వేరే ఆటో తీసుకుని రూం చేరుకున్నాను.

ఇది జరిగి ఇరవై సంవత్సరాలైంది. ఆ ఆటోవాడు ఇంకా నాకోసం ఎదురు చూస్తున్నాడేమో! తాడిని తన్నే వాడొకడుంటే తన తల తన్నే వాడింకొకడుంటాడని వాడు తెలుసుకున్నాడో లేదో నాకు తెలీదు. కానీ...నన్ను మోసం చేసినవాడికి తగిన గుణపాఠం చెప్పానన్న తృప్తి మిగిలింది నాకు.

★



## సరదా...సరదా

కామెడీకింగ్ రాజేంద్రప్రసాద్ చిత్రాలంటే అందరికీ ఆసక్తే. ఇప్పుడు జర్మనీలో షూటింగ్ జరుపుకుంటున్న 'సరదా సరదాగా' చిత్రం గురించే అంతా చర్చించుకుంటున్నారు. శ్రీకాంత్, శివబాలాజీతో కలిసి నటిస్తున్న రాజేంద్రప్రసాద్‌కి తోడుగా సింధు తులానీ, రుతిక, ప్రణతి నటిస్తున్నారు. మునుపటి చిత్రాల్లాగే ఈ చిత్రం వెరైటీగా ఉంటుందంటున్నారు. ముగ్గురు హీరోలు, హీరోయిన్స్‌తో ఈ చిత్రం ఏమేరకు సరదాగా ఉంటుందో చూద్దాం.

